


# అద్దంలోని బొమ్మ

శ్రీ విరించి

సన్నజాజిపూలు తలలో పెట్టుకుని సన్నగా కూనిరాగం తీసుకుంటూ ఒకచోట కూలబడింది కమల. ఇంతలో వంటింట్లోంచి అమ్మ కేక వేసింది. పరుగెత్తుకుంటూ ఒక క్షణంలో వంటింటి గుమ్మం దగ్గర నిలబడింది.

'ఏమిటే అల్లా నించున్నావేం? అక్కడ పిన్నిగారు పిలుస్తున్నారు, వినపట్టంలా?' అంది అమ్మ.

'ఎవరూ? పిన్నిగారా? వినపళ్ళే అమ్మా! వెళ్ళివస్తా నుండు—' అంటూనే కమల పక్క వాటాలోకి పరుగు తీసింది.

"పిన్నిగారూ, పిలిచారా?" అంది.

రాధమ్మగారు జడ వేసుకుంటూంది. 'అవునే, ఏమీ తోచక, యేం చేస్తున్నావో చూద్దామని పిలిచాను. కూచో—' అంది. కమల కూచుంది.

'నేనూ ఇప్పుడే జడ వేసుకున్నాను పిన్నిగారూ! ఇంట్లోనే కూచుని యేం చేద్దామా అని ఆలోచిస్తున్నాను. ఇంతలో మీరు పిలుస్తున్నారని అమ్మ చెప్పింది. వంటయిందా పిన్నిగారూ'!

'ఆ. అయిందే. ఇంక చీకటి పడడమే తరువాయి. మీ బాబాయిగారు రావడంతోటే యింత తినడం, నిద్రపోవడం' అంది రాధమ్మగారు. కమల మెల్లిగా నవ్వింది.

'అవునుగాని కమలా' మొన్న వచ్చిన సుందరరావు సంబంధం యేమయిందే...' కమల సిగ్గుగా తల వొంచింది. 'పోండి, పిన్నిగారూ. నాకు తెలీదు' అంది.

'ఏం నంగనాచివే, కట్నందగ్గరే ఇంకా మాటలు నడుస్తున్నాయని మీ అమ్మగారు చెప్పార్లే' అంది రాధమ్మగారు, జడ వేసుకోవడం పూర్తి చేసుకుంటూ.

'మరి తెలిసే అడుగుతారేం?' పెంకెగా, కొంటెగా అంది కమల.

'అబ్బాయి నీకు నచ్చాడటే కమలా!'

'మీరటా మాట్లాడితే నే వెళ్ళిపోతా బాబూ' అంటూ కమల లేచింది.

'ఒసి నీ సిగ్గు సంగతరగ! కూర్చోవే—యేం వేషాలు వేస్తావు గాని—' అని రాధమ్మ పిన్నిగారు కమల భుజం పట్టుకు కూర్చోబెట్టారు.

'మరి మీ రట్లాంటి మాటలంటే'—

'ఏమన్నానే, మరి చోద్యం. పోనిలే నీకంత ఇష్టం లేకపోతే అలాగే మానివేస్తాను. నీ మొగుణ్ని గురించి నాకెందుకు పోరు!'

కమల యేం మాటాడేదు.

రాధమ్మగారే మళ్ళీ 'ఏమే! నీకు డాక్టర్ కావాలా? లీడర్ కావాలా? లాయరో' అంది.

కమల ముందు జవాబు చెప్పకూడదనుకుంది. కాని కొంటెతనం చూపుదామని 'డాక్టర్ కావాలి!' అంది.

'అవి పిచ్చిగా! మగవాళ్ళందరూ యాక్టర్లేనే!' అంది రాధమ్మ— కమల బుగ్గ పొడుస్తూ.

'లేకపోతే యేమిటి పిన్నిగారూ! మీరు కూడా!'

'అయితే పిల్లవాడు అంత ఎఱ్ఱగా లేడు కదా—'

—కమల ఆసారి చెప్పకుండానే పరుగెత్తుకు పోదామనుకుంది. ఈ సంగతి ముందుగానే గ్రహించిన రాధమ్మగారు మొటుకు ఆ ప్రయత్నం సాగనీయలేదు.

'పోనిలే—మొగుణ్ణిగురించి నీలో నీవే ఆలోచించుకో. నాకు చెప్పక్కర్లేదులే' అంది—ఆమె.

కమల మరింత సిగ్గుతో ముఖం కిందికి దించుకుంది. ఒక్కసారి కళ్ళు మూసుకుని అంతర్గతంగా చూచుకుంది. మొన్న పెళ్ళి చూపులకు వచ్చిన సుందరరావు కళ్ళల్లో మెదిలాడు.

కమల ఆశ్చర్యపోయి కళ్ళు తెరిచి చూచింది రాధమ్మపిన్నిగారు జడ వేసుకోవడం పూర్తిచేసి రిబ్బన్ చుట్టుకుంటోంది. తనవేపే చూస్తోంది. లోతుగా చూస్తున్న ఆమె కళ్ళలోకి చూస్తుంటే యెందుకో కమలకు భయం వేసింది.

'ఏమిటి పిన్నిగారూ అట్లా చూస్తున్నారు?' అంది.

ఆమెగారు మెత్తగా నవ్వింది. 'నీ చేష్టలు చూస్తుంటే నవ్వుగాక మరేం వస్తుంది?'

కమలకు అర్థం కాలేదు. తనేం అనుచితంగా ప్రవర్తించలేదే!—అనుకుంది. ఏం మాటాడాలో తెలీకుండా పోయింది. ఇంతలో పిన్నిగారే మళ్ళీ 'కమలా, నిజంగా చెప్పు—' అంది.

'ఏమిటండీ' అంది కమల ఉలిక్కిపడ్డట్టు.

'నీకు డాక్టర్ని చేసుకుందామని ఉందా?'

—సుందరరావు యం. బి. బి. యస్. ఫైనలియర్ చదువుతున్నాడు. అమ్మాయి ఈ సుందరరావంటేనే కాస్త తల వూపుతున్నట్లు వున్నదని కమల అమ్మగారు ఆమెతో చెప్పారు.

'పిన్నిగారూ! మీరు పెళ్ళి గొడవ మాట్లాట్టం మానెయ్యకపోతే నేను మీతో మాట్లాడ్డం మానేస్తాను' అంది కమల కాస్త సీరియస్ గా ముఖం పెట్టి.

రాధమ్మ పిన్నిగారు నవ్వింది. నవ్వుతూనే 'ఎన్నాళ్ళు మానేస్తావులే. ఆ మూడుముళ్ళూ పడేవరకేగా! తరవాత ఎవరికోసం మాట్లాడిస్తావు!' అంది.

పిన్నిగారు పెళ్ళిప్రస్తావన మానెయ్యదని కమలకు బాధ అయింది. తక్షణమే అక్కణ్ణించి లేచిపోదామనుకుంది. 'కాని అట్లా లేచిపోతే యేమన్నా బాగుంటుందా? పిన్నిగారు యేమన్నా అనుకోరూ?' అనుకుంది. అయితే కూర్చున్నకొద్దీ ఆమె పెళ్ళిగొడవతే అడుగుతారు. అప్పుడింకేం చేసేటు? ఆమెగార్ని కాస్త యీ దారి తప్పించి మాట్లాడిస్తే?

ఆ మాట చెప్పడంకోసం ఎంతో కాలంగా వేచివున్నట్టు 'పిన్నిగారూ, పిన్నిగారూ. మొన్న సినిమాకు వెళ్ళాం చూచారూ. అందులో ఇద్దరు కొత్త యాక్టరున్నారండీ అంద. కొంపదీసి నువ్వా యాక్టర్ని గాని ప్రేమించలేదు గద!' అంది పిన్నిగారు.



మళ్ళీ కథ మొదటికి వచ్చింది — అనుకుంది కమల. 'ఛీ! అవేయాక్టరండీ!' అంది సిగ్గుగా.

'ఆ యాక్టరు వుండగా కమలా! వాళ్ళు యాక్ట్రెస్‌లు అయిపోతారు' అంది పిన్నిగారు; కొంపోజిషన్ పుస్తకాలు దిద్దే ధోరణిలో.

ఏమయితే యేంలాభం, కమల ఎత్తు పారలేదు. మళ్ళీ సంభాషణ పెళ్ళిళ్ళ వైపు ప్రేమ వైపు వెళ్ళింది.

'ఇంటో అబ్బ పిలుస్తూన్నట్టుందండీ ఎందుకో కనుక్కొస్తాను' అంది కమల. పిన్నిగారు తలవూపింది. కమల ఒక్క ఊపుకులో యింటోకి వచ్చిపడింది. అమ్మయ్య ఇవాల్టికి గండం గడిచింది. అనుకుంది. కాని యీ గండం యింకా యెన్నాళ్ళు గడవాలో — పిన్నిగారు చెప్పినట్లు ఆ మూడుముళ్ళూ పడేదాకా యిది తనకు దినదిన గండమే యేలాగుంది.

ఆ మూడుముళ్ళూ ఎంత తొందరగా పడతాయి — అనుకుంది కమల డాక్టర్ సుందర్రావు — అబ్బ, ఆ రూప సుగుణం విశాలంగా వుండే ఆ నవ్వులో తెల్లని పళ్ళసూత్రం కట్టేసిస్తే యింత పక్కటి పిన్నిగారు తనతో వేళాకోళాలు వెకసక్కాలు చెయ్యటానికి వీల్లేదు. అప్పుడే తను డాక్టర్ సుందర్రావు అనేసుకుంటూంది మనస్సులో ఇంకా ఆ అబ్బాయి (?) ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు! ఇంకా పరీక్షకైనా కూర్చోలేదు. పరీక్ష కూర్చోవాలి పేపర్లన్నీ బాగా రాయాలి. ఫస్టుక్లాసులో ప్యాసు కావాలి. అప్పుడు తన పేరులో అసలెటూళ్ళో వేసారు? ప్రాక్టీసు పెడితే తన్ను జనమందరూ డాక్టర్ సుందర్రావుగారి భార్య అంటారు! అబ్బ! తలుచుకుంటేనే యింత మధురంగా వుంది రేపు — రేపు — పిన్నిగారు చెప్పినట్లు, ఆ మూడుముళ్ళూ పడితే తను డాక్టర్ సుందర్రావు భార్య అయితే యింకెంత హాయిగా ఆనందంగా వుంటుంది తనకి! ఓహో మనస్సెక్కడో గాలిలో తేలిపోతున్నట్లుంది. ఆసంతోషంలో కమల ఒకసారి కళ్లుమూసుకుని తన్మయత్వం అనుభవించింది. కళ్లు యిలా రెప్పలు వాల్చిందో లేదో ఆ సుందర్రావు ప్రతిమ అచ్చుగుద్దినట్టు కనిపించింది విశాల్పాటి నుదురు, ఉంగరాల జుత్తు, కోటేరేసినట్టు ముక్కు చిన్న గడ్డం, అన్నీ గా అందంగా సుకుమారంగా వుంది. కళ్ళల్లో చిలిపితనం, చలాకీతనం తొంగి చూస్తున్నాయి. అబ్బ! ఎన్నిసార్లు తల్చుకున్నా తను వోరకంటితో రెండుసార్లు దొంగతనంగా చూచినరూపమే కనిపిస్తోంది సుందర్రావు నిజంగా సుందరుడే! ఇంతవరకూ చూచిన పెళ్ళికొడుకులందరూ ఒకెత్తు ఇతనో ఎత్తు అనిపించింది. మొట్టమొదటిసారి చూచినప్పుడే. ఆ విషయం, రెండోసారి చూచినప్పుడు ధ్రువపడిపోయింది కూడా! అందుకనే సుందర్రావంటే తనకు ఉత్సాహం హుషారు ఏర్పడాయి. మనిషిలో చలాకీతనం, హుషారు చూచి, అంతేగాని వాళ్ళ ఆస్తి, అతని ఎం. బి. బి. ఎస్. చూచికాదు. అవన్నీ తనకేం అవుతై?

పిన్నిగారు తన్ను వుడికించటానికి చూస్తోంది. తను సుందర్రావంటే ఇష్టపడ్డటు అమ్మ చెప్పిందట! అమ్మకుసుటుకు తను చెప్పిందా? అమ్మే గ్రహించింది! అంతే, చూపులు అయిపోయిన తర్వాత 'ఏమే ఏమంటావు?' అంది తనని లోపలికి తీసుకువెళ్ళి. ప్రతిసారీ యిది మామూలే. తను గిఞుక్కున తల వెనక్కి తిప్పుకుని తన గదిలోకి వెళ్ళి ముసుగు బిగించుకొని పడుకోవడం మామూలే. కాని యీ

శారి, యిలా చేయగలిగిందా? ఎలా చేస్తుంది అవిగ్రహమే తన కళ్ళల్లో, కనుపాపలో స్పష్టంగా మెరుస్తూ వుంటే! మెల్లిగా విస్మయంకొవచ్చు పూర్తికొకుండానే, అమ్మ వొళ్ళో వాలిపోయి ముఖాన్ని కనుపులో దాచుకుంది. ఎందుకలా చేసింది తను? ఏమో తనకే తెలియదు! అయినా యిప్పుడెట్లా తెలుస్తుంది? అప్పుడే యీ ప్రశ్న వేసుకుంటే బాగా తెలిసేదేమో! తెలిస్తేనేం, లేకపోతేనేం-జరిగిందది! పిచ్చిపిల్లా, నల్ల నిగలో చూచో' అంది అమ్మ వెనుకనే కాఫీ గ్లాసు పట్టుకొచ్చి చేతికిచ్చి. తను నాన్నగారి దగ్గరికి వెళ్ళింది. నాన్నగారితో తనకు కొద్దిగా వినబడేటు 'అమ్మాయికేమో నచ్చినట్టే వుంది!' అని చెప్పింది. ఇది తనకంతా యేం అనేది? 'ఏమో! దానికి నచ్చినట్టు లేదు అయినా నాకే ఆ అబ్బాయి అదో రకంగా కనిపించాడూ!' అనేది కదూ!

అప్పుడే అనుకుంది తను యీ సంబంధం తనకి తప్పకుండా నిశ్చయం చేస్తారని!

చూచుకోడం అయింది. ఊరికి వెళ్ళి యీ సంగతీ ఉత్తరం వ్రాస్తామన్నారు.

ఊరికి వెళ్ళటమే తానికి మూడో నాటికల్లా వ్రాయనే వ్రాశారు. 'పిల్ల నచ్చింది. కట్నం కానుకలవిషయం మాట్లాడుకోవడానికి రావలసింది' అంటూ ఉత్తరం రానే వచ్చింది.

'ఆ! నచ్చకేం చేస్తుంది. రత్నంలాటి పిల్ల—' అంది పిన్నిగారు తనబుగ్గలు నిమురుతూ! ఏమిటో ఆ మెరుగా తనను చిన్నపిల్లలా లాలిస్తుంది, అనిపించింది. అపుడు బుగ్గలు ఎగువెక్కాయి. సిగ్గు ముంచుకొచ్చింది తనకు. తన గదిలోకి పరుగెత్తి అద్దంలో ముఖం చూసుకొని పక్కమీదవాలిపోయింది.

ఎలాగైతేనేం పిన్నిగారి దగ్గర్నుంచి తప్పించుకువచ్చి తన ఆలోచనల్లో కూరుకుపోయింది కమల. అద్దంముందు కూచుంది. అద్దంలో తన బొమ్మ కన్పిస్తోంది కొత్తగాటిగా చూస్తే ఆ సుందర్రావు బొమ్మ కనిపించసాగింది. మరి కొంచెం నిదానించి చూస్తే రెండూ కనిపించాయి. ఏమిటి చిత్రం! కమలకు సంతోషం. ఆనందం, అన్నీ వెల్లువగా వచ్చినాయి. ఉక్కిరిబిక్కిరయిపోతోంది.

అబ్బ! అందరూ తనవైపు కొంటెగా చూటమే! ఈ నాలుగు రోజులూ కొంచెం ఎటూ వెళ్ళకుండా తన గదిలోనే తల వొంచుకు కూర్చుంటే, ఆ తరవాత ఇంక తన్నిగురించి ఎవరికీ పట్టదు. తను శ్రీమతి సుందర్రావు అయినాక తన్నెవరూ ఉడికించలేరు. ముఖ్యంగా రాధమ్మ పిన్నిగారు.

కమల యిలా ఆలోచనా పరంపరలో మునిగిపోయి ఉండగానే ఫుంది.

రాధమ్మ పిన్నిగారు 'ఏమండీ వదినగారూ ఏం చేస్తున్నారు?' అంటూ లోపలికి వచ్చింది.

'రండి తల్లీ!' రండి. రండి. కూర్చోండి' అంటోంది.

కమలకు తనగదిలోనుంచి వాళ్ళ మాటలన్నీ వినబడుతూనే వున్నై.

'అయితే వొదినగారూ! అమ్మాయి పెళ్లి విషయం ఏం చేశారు? వాళ్ళేమన్నా దిగివచ్చారా లేదా?' అంది పిన్నిగారు.

'లాంఛనాలన్నీ తగ్గించుకుంటాంగాని, కట్నం పదివేలకు తక్కువైతే లాభం లేదన్నారట వదినా!'

'మరి మీరేమన్నారు?'

'ఆయనగారు ఎంతో ఎం. బి. బి. యస్. అయినేమిటి, పదివేల కట్నం దారబోసే తాహత్తు మా కెక్కడుందివదినా? పిల్ల నచ్చటం ప్రధానం అని ముందు అన్నారు కదా అని చూపులకి తీసుకువచ్చాం—'

అయితే ఆ సంబంధం వొదులుకున్నట్టేనా?'

'అబ్బాయికి పిల్ల నచ్చిందట' అందుకని కట్నం కూడా అడిగినంత కొంత మేం యిచ్చేయమని అంటున్నారు!'

'పిల్ల నచ్చినప్పుడు. కట్నం విషయం యింత పట్టింపెందుకమ్మా వాళ్ళకి?'

'నచ్చటమేమిటి పిల్లవాడి ప్రమేయమంట! కట్నం కానుకలన్నీ తండ్రిగారి ప్రమేయంట! ఇద్దరిలో ఎవరిమాటకి విలువెక్కువంటారు?'

'నచ్చినసంబంధం నాళ్ళ మాటకు వొదులుకుంటారా? -అయినా మీరెంత తగ్గినా వెళ్ళారు?'

'ఏమిటోనమ్మా అయినా నేను పెదరాగినమ్మాయికే వొచేతగానని ముందునుంచీ పాటపాడుతున్నారుగా వదినా! అంతకంటె యింకేంలేదు.'

'అయితే నిశ్చయంలాంటి సంబంధం వొదులుకుంటారా వదినగారూ!'

'అంతకంటే దారేమిటివదినా! పిల్లకి పిల్లవాడునచ్చాడు. పిల్లవాడికి పిల్ల నచ్చింది. కానుక తేకట్నం అంతకంత అయ్యేట్లు నచ్చలేదు!'

'పాపం కమల యీ అబ్బాయంటె పిచ్చా పడిందని చెప్పారుగా! ఏంబాధపడుతుందో'

'కలిసిరాని దానికి బాధపడి మాత్రం ప్రయోజనం ఏమిటి వదినా! అయినా చిత్రం పిల్ల దానికేం తెలుసని? అంతకంటె అంద గాళ్ళని చూపిస్తే మరింత మురిసిపోతుంది! వాళ్ళ నాన్నగారు అప్పుడే మరో రెండు మూడు సంబంధాలు వాకబు చేస్తున్నారు' అంది కమల తల్లి.

'కమల గుండె దబదబా కొట్టుకుంటూనే వుంది. చిత్రం! సుందర్రావు బొమ్మ కనబడ్డేదు. ఎవరి బొమ్మా కనబడేదు అంతా ఖాళీగా వుంది నల్లగా ఎప్పటిలాగే వుంది. అనుమానం తీసి కళ్ళు తెరిచి అద్దంలో చూచుకుంది. అక్కడా అంతే తన బొమ్మ కనపించలేదు. మరింకేం కనపడ్డేదు. ★







క్రిమిదోషాన్ని నివారించగల వేప నూనెతో ఇంపైన సుగంధంతో తయారు చేయబడిన మార్గో సబ్బు అతి లేత చర్మానికి కూడా వాడతగినది. మార్గో సబ్బుకు విశేషంగా వచ్చే నురగ చర్మ రంధ్రాంలోనికి పోయి చర్మాన్ని అన్ని దోషాలనుంచి శుభ్రపరచగలదు. ఉత్పత్తి చేసేటప్పుడు ప్రతి ఘట్టంలోను పరీక్ష చేయబడిన మార్గో సబ్బు మిమ్మల్ని మరింత పరిశుభ్రంగా, రోజంతా ఉత్సాహంగాను వుంచగలదు.

మార్గో సబ్బు
కుటుంబం మొత్తం వాడతగిన సబ్బు

ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా-29.
దక్షిణ ఇండియా ఆఫీసు: 8/149, బ్రాడ్వే, మద్రాసు-1.